## క్లుప్తంగా

### సీపీఆర్‌పై అవగాహన ఉండాలి




నిజామాబాద్‌నాగారం: ప్రతి ఒక్కరూ సీపీఆర్‌పై పూర్తిస్థాయి అవగాహన ఉండాలని గుండె వైద్యనిపుణులు డాక్టర్ సందీప్‌రావు పేర్కొన్నారు. నగరంలోని ప్రధానమంత్రి కౌశల్ కేంద్రంలో శనివారం లయన్స్ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ యువ శక్తి ఆధ్వర్యంలో సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సందీప్‌రావు మాట్లాడుతూ.. సీపీఆర్ చేసే విధానాన్ని వివరించారు. గుండె సంబంధిత సమస్యలను తెలిపారు. ప్రధానమంత్రి కౌషల్ కేంద్ర ఇన్‌చార్జి మహేష్, క్లబ్ సభ్యులు మద్దుకూరి సాయిబాబు, సుజాత, సుభాష్, సంజీవన్, జగన్మోహన్, వెంకటేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

### అనాథ శవానికి అంత్యక్రియలు



నిజామాబాద్‌నాగారం: నగరంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన ఓ అనాథ శవానికి ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలను నిర్వహించారు. మూడో టౌన్ ఎస్సై శ్రావణ్ కుమార్ అనుమతితో నగరంలోని దుబ్బ రోడ్డులోని సార్వజనిక్ స్మశాన వాటికలో అంతిమసంస్కారాలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు, సంస్థ సభ్యులు కాసుల సాయితేజ, చంద జగన్ మోహన్ పాల్గొన్నారు.

### ఫిట్‌నెస్ సర్టిఫికెట్ల అందజేత



నిజామాబాద్ సిటీ: రంజాన్ మాసంలో హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల కోసం నగరంలోని ఇందూర్ మదర్‌హుడ్ మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిలో తక్కువ ధరలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు ఇవ్వటం సంతోషకరమని హజ్ కమిటీ అధ్యక్షుడు మౌలానా ఇస్మాయిల్ అరీఫ్ తెలిపారు. మదర్ హుడ్ ఆస్పత్రిలో శనివారం యాజమాన్యం ప్రత్యేక హెల్త్ చెకప్ క్యాంప్ ఏర్పాటు చేసి ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు అందజేశారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షకీల్ ఫజిల్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లడానికి కేంద్ర ప్రభుత్వం ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు తప్పనిసరి చేసిందన్నారు.

### జిల్లావాసికి సినారే పురస్కారం

నిజామాబాద్‌నాగారం: జిల్లాకు చెందిన కవి, ఉపాధ్యాయుడు బానోత్ ప్రేమ్‌లాల్‌కు జాతీయస్థాయి సినారె(సాహిత్యకళానిధి) పురస్కారానికి ఎంపికయినట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ అవెర్‌నెస్ సొసైటీ ప్రతినిధి విజయ్‌కుమార్ శనివారం తెలిపారు. సాహిత్య సేవతో పాటు సామాజిక సేవ చేస్తున్నందుకుగాను ప్రేమ్‌లాల్‌ను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సాహిత్యవేత్తలు, ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు. ఈనెల 22న పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో అవార్డు అందించనున్నట్లు తెలిపారు.

### ఘనంగా మానాల మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



ఖలీల్‌వాడి: నగరంలోని జిల్లా కాంగ్రెస్ భవన్‌లో శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నగర అధ్యక్షులు వేణురాజ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ మహేష్ కేక్ కట్ చేసి, వేడుకలు నిర్వహించారు. సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, అవిన్, గాలి ప్రసాద్, నిఖిల్ రెడ్డి, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి

ఆర్మూర్‌టౌన్: రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన పేదలందరికీ కొత్తరేషన్ కార్డులు అందించాలని ఐఎఫ్‌టీయూ నాయకుడు ఎండీ నజీర్ అన్నారు. పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ రేషన్ దుకాణం వద్ద శనివారం పీవోడబ్ల్యూ, పీవైఎల్, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై పన్నుల భారం మోపుతుందన్నారు. పేదలకు 10 కేజీల నాణ్యమైన సన్న బియ్యం, 12 రకాల సరుకులు, 50శాతం సిబ్సిడీతో గ్యాస్ సిలెండర్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ

- గంగాస్థాన్‌లో తరచూ లీకేజీలు
- రోడ్డుపై పారుతున్న మురికినీరు
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



లీకేజీలతో గుంతలు తేలిన బీటీ రోడ్డు



గంగాస్థాన్ ప్రధాన రోడ్డు మధ్యలో మ్యాన్‌హోళ్ల నుంచి లీకవుతున్న మురికినీరు

ఇందూరు(నిజామాబాద్ అర్బన్): నగరంలోని గంగాస్థాన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైయినేజీ అధ్వానంగా మారింది. దీంతో ప్రధాన బీటీ రోడ్డు మధ్యలో వేసిన మ్యాన్‌హోళ్ల నుంచి మురికినీరు తరచూ లీకేజీ అవుతోంది. గత కొన్ని నెలలుగా మురికి నీరు ఇలాగే రోడ్డుపై పారవడంతో బీటీ రోడ్డంతా కొట్టుకుపోయి గుంతలు తేలాయి. రూ.లక్షలు వెచ్చించి వేసిన రోడ్డు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. పాదాచారులు సైతం రోడ్డుపై చేరిన మురికి నీటిలో నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సమస్యను పలుమార్లు మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని, కనీసం మరమ్మతులు కూడా చేయడం లేదని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

**పూడుకుపోతున్న పైప్‌లైన్స్..**

గంగాస్థాన్ ప్రాంతానికి పైభాగంలో ఉన్న మారుతినగర్ నుంచి యూజీడీ(అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పైపులైన్ ఉంది. కానీ అక్కడక్కడా పైప్‌లైన్ పూడుకుపోవడంతో మారుతినగర్‌తో పాటు గంగాస్థాన్‌లో పలుచోట్ల మ్యాన్‌హోళ్లు దెబ్బతిన్నాయి. దీంతో ఇళ్ల నుంచి వచ్చే మురికినీరు పైప్‌లైన్‌లో ఒకేచోటికి చేరుకుంటుంది. నీటి ఒత్తిడితో బీటీ రోడ్డు పొడవునా లీకేజీలు జరుగుతున్నాయి. కూడుకుపోయిన ప్రాంతాల్లో యూజీడీ పైపులైన్లను సరిచేస్తే తప్ప లీకేజీలకు పరిష్కారం దొరకని పరిస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి యూజీడీ పైప్‌లైన్, మ్యాన్‌హోళ్ల వద్ద మరమ్మతులు చేపట్టాలని, అలాగే గుంతలు తేలిన రోడ్డుకు సైతం మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**పైప్‌లైన్లను సరిచేయాలి**



యూజీడీలు లీకవడంతో మురికి నీరంతా రోడ్డుపై పారుతోంది. దీంతో రోడ్డు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడుతున్నాయి. దుర్వాసన కూడా వస్తోంది. పిల్లలు, పెద్దలు రోడ్డుపై నడవడం కష్టంగా ఉంది. మున్సిపాలిటీ అధికారులు స్పందించి యూజీడీ పైపులైన్లను సరిచేయాలి.

–గంగాధర్, స్థానికుడు

## హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం విఫలం



పీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖలీల్‌వాడి: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి రమేష్ బాబు ఆరోపించారు. ఈక్రమంలో శనివారం రాష్ట్రంలో ప్రధాని మోదీ పర్యటనను నిరసిస్తూ జిల్లాకేంద్రంలో మోదీ దిష్టిబొమ్మను వారు దహనం చేశారు. ఈసందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్ర విభజన సందర్భంగా ఖమ్మం జిల్లా బయ్యారం ప్రాంతంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు, వరంగల్ జిల్లా ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ, అగ్రికల్చర్ యూనివర్సిటీని, నిజామాబాద్ జిల్లాలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క హామీని అమలు చేయలేదన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి ఉద్యోగాల కల్పనలో విఫలమయ్యారన్నారు. ప్రజలపై భారాలు మోపటంతో పాటు వైశామ్యాలను పెంచి మతోన్మాద విధానాలతో రాజకీయ లబ్ధి కోసం నరేంద్ర మోదీ ప్రయత్నం చేస్తున్నారన్నారు. మోదీకి తెలంగాణ ప్రజల సమస్యలు పట్టవని కేవలం రాజకీయ ప్రయోజనాలు తప్ప మరొకటి లేదని అందువల్లనే ఆయన పర్యటనను నిరసిస్తున్నామన్నారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పెద్ద వెంకట రాములు, నూర్జహాన్, సబ్బని లత పాల్గొన్నారు.

### సీపీఐ ఆధ్వర్యంలో..




అంబేడ్కర్ చిత్రపటం వద్ద నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు

ఖలీల్‌వాడి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హైదరాబాద్ రాకను వ్యతిరేకిస్తూ శనివారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద పార్టీ నాయకులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. బీజేపీ తెలంగాణ రాష్ట్రానికి వివిధ సందర్భాల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, విభజన చట్ట ప్రకారం దక్కాల్సిన హక్కులను, వాటాలను కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. సింగరేణి ప్రైవేటీకరించడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. నాయకులు వై.ఓమయ్య, రఘురాం, రంజిత్, హనుమాన్లు, అనిల్ ,సురేష్, దేవేందర్, భాగ్యలక్ష్మి, కవిత,హైమది తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికం

### నేడు సిద్ధివినాయక ఆలయ వార్షికోత్సవం

నిజామాబాద్‌సిటీ: నగరంలోని గాయత్రినగర్‌లో గల సిద్ధివినాయకస్వామి ఆలయం 23వ వార్షికోత్సవం ఆదివారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా నేడు ఉదయం 5.30 గంటలకు స్వామివారి సుప్రభాతం, పంచామృత అభిషేకం, పారాయణం, యజ్ఞం ఉంటాయని, సాయంత్రం సంకష్టచతుర్థ పూజ, భజనలు అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సోమవారం స్వామివారి కల్యాణం, పల్లకీ సేవ, అన్నదానం ఉంటుందన్నారు. ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## సమాచారం..

### రేపటి నుంచి ఉచిత సంస్కృత సంభాషణ శిబిరం

నిజామాబాద్ సిటీ: నగరంలో ఈ నెల 10 నుంచి 19 వరకు సంస్కృత భారతి ఇందూరు ఆధ్వర్యంలో ఉచిత సంస్కృత సంభాషణ శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా కార్యదర్శి డాక్టర్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని కోటగల్లి పద్మశాలి భవన్‌లో నిర్వహించబడే ఈ కార్యక్రమంలో 12 సంవత్సరాలు నిండిన బాలబాలికలు, మహిళలు, వృద్ధులు, కుల మత భేదం లేకుండా నేర్చుకోవచ్చని తెలిపారు. సంస్కృతం నేర్చుకోవటం ద్వారా ప్రాచీన సంస్కృత గ్రంథాలను సులభంగా చదవవచ్చని నిర్వాహకులు తెలిపారు. శిక్షణ తరగతులను శిక్షకురాలు స్వరూప బెహన్ జీ నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మోదీ పాలనలో బీసీల ప్రగతికి బాటలు





నగరంలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు.. సారంగాపూర్ గ్రామంలో..

సుభాష్‌నగర్/నిజామాబాద్ సిటీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పాలనలో బీసీల ప్రగతికి బాటలు వేస్తున్నారని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామి యాదవ్ పేర్కొన్నారు. నగరంలోని 15వ డివిజన్ అర్సాపల్లి, సారంగాపూర్‌లో శనివారం 'వాడవాడకూ ఓబీసీ – ఇంటింటికీ బీజేపీ' కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ నాయకులు కేంద్ర ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు పంపిణీచేశారు. అనంతరం ప్రజలకు మోదీ బీసీల కోసం చేపడుతున్న పథకాలు, రాష్ట్రంలో ప్రభుత్వం బీసీలను అణచివేస్తున్న తీరును వివరించారు. స్వామి యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీసీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాత్రమే ఉపయోగించుకుంటుందని, సంక్షేమ ఫలాలు, రాజ్యాధికారం అందించడం లేదని ఆరోపించారు. అటు కాంగ్రెస్, ఇటు బీఆర్ఎస్ బీసీలను అణచివేస్తున్నాయన్నారు. మోదీ పాలనలో బీసీలకు గౌరవం దక్కుతుందని, వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అనంతరం నిజామాబాద్ రూరల్ మండలంలోని సారంగపూర్ గ్రామంలో పల్లె పల్లెకు ఓబీసీ, ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శీల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ గిరిబాబు, శక్తి కేంద్ర ఇన్‌చార్జి నగేష్, రమేష్, శ్రీనివాస్, అంజయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న గంగపుత్ర సంఘం అధ్యక్షులు పల్లికొండ అన్నయ్య

నిజామాబాద్‌నాగారం: గంగపుత్రులపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని నగర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పల్లికొండ అన్నయ్య పేర్కొన్నారు. నగరంలోని గాజుల్‌పేట్ గంగపుత్ర సంఘంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని ఇసాయిపేట చెరువులో చేపలు పట్టడానికి వెళ్లిన ఇసాయిపేట గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘ సభ్యులపై పక్క గ్రామానికి చెందిన దేవునిపల్లి ముదిరాజ్ కులస్తులు దాడి చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. దాడి చేసిన వారిపై పీడీ యాక్టు కింద కేసులు నమోదు చేయాలన్నారు. నగర గంగపుత్ర సంఘం నాయకులు పాముల లక్ష్మణ్, రాజు, గంగాధర్, సురేష్, గంగాప్రసాద్, మారుతి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పీఎం మోదీ సభకు తరలిన బీజేపీ నాయకులు



హైదరాబాద్‌కు తరలిన బీజేపీ నాయకులు

సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో శనివారం జరిగిన ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభకు బీజేపీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం నుంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రాబోయేది రామ రాజ్యమని, సీఎం కేసీఆర్ చేస్తున్న కుట్రలన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ తాటాకు చప్పుళ్లకు బీజేపీ కార్యకర్తలు భయపడబోరని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు ప్రధాని మోదీ రాష్ట్రానికి వస్తే.. అడ్డుకున్న చరిత్ర కేసీఆర్ కుటుంబానికి చెల్లిందన్నారు. బీఆర్ఎస్ పతనం నిజామాబాద్ అర్బన్ నుంచే మొదలవుతుందని హెచ్చరించారు.

### గోమాతకు అంత్యక్రియలు



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మృతి చెందిన గోమాతకు శనివారం హిందూ వాహిని ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. హిందు వాహిని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### బంగారం ధరలు (10గ్రాములు)

| | | | |
|---|---|---|---|
| 24 క్యారెట్స్ | 59,300 | వెండి (కిలో) | 73,730 |
| 22 క్యారెట్స్ | 54,667 | | – నిజామాబాద్ బిజినెస్ |

### కూరగాయల ధరలు (రూ.)

| | హోల్‌సేల్ | రిటైల్ | | హోల్‌సేల్ | రిటైల్ |
|---|---|---|---|---|---|
| టమాట | 8 | 16 | క్యాప్సికం | 40 | 60 |
| బెండకాయ | 40 | 60 | గాజరుగడ్డ | 15 | 30 |
| బీరకాయ | 50 | 70 | పచ్చిమిర్చి | 30 | 50 |
| దొండకాయ | 25 | 50 | దోసకాయ | 10 | 20 |
| బీర్నిసుకాయ | 50 | 70 | ఆలుగడ్డ | 15 | 30 |
| కాకరకాయ | 30 | 50 | గోబిగడ్డ | 8 | 15 |
| వంకాయ | 40 | 60 | గోబిపువ్వు | 20 | 40 |
| పాలకూర | 20 | 40 | బీట్‌రూట్ | 20 | 40 |
| మెంతికూర | 40 | 60 | గోరు చిక్కుడు | 50 | 70 |
| కొత్తిమీర | 12 | 25 | చిక్కుడుకాయ | 50 | 70 |
| పుదీనా | 20 | 40 | | | – ఇందూరు |

### మాంసం ధరలు (రూ.)

| | | | |
|---|---|---|---|
| చికెన్ | ధరలు (కిలోకు) | డ్రెస్సడ్ | 220 |
| | | లైవ్ | 180 |
| స్కిన్‌లెస్ | 260 | మటన్ | 750 |

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



**ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)**

స్క్రీన్–1– దసరా–(తెలుగు),1.10,4.15 7.20,10.25
స్క్రీన్–2– దేశముదురు –(తెలుగు) –2డీ –10.30,7.25,10.30
మీటర్–(తెలుగు) – 1.50
ది పోపెస్ ఎకరిక్ట్–(ఇంగ్లీష్)–4.55
స్క్రీన్–3– రావణాసుర–(తెలుగు)–10.45, 1.40,4.30,7.20,10.20

**పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)**

స్క్రీన్–1– రావణాసుర –(తెలుగు) –10.00, 1.05,4.10,7.15,10.20
స్క్రీన్–2 – మీటర్–(తెలుగు) –1.25,4.15
దసరా –(తెలుగు)– 7.05,10.20
స్క్రీన్–3– జాక్‌విక్ చాప్టర్–4 (ఇంగ్లీష్)–12.40
భోళా–(హిందీ)–2డీ –4.10
మీటర్–(తెలుగు)–7.20;10.10
స్క్రీన్–4– రావణాసుర –(తెలుగు),12.00
2డీ–ది సూపర్–ఎం–(ఇంగ్లీష్) ,3.05,7.45
ది పోపెస్ ఎక్సారా–(తెలుగు),5.20,10.00

| | |
|---|---|
| దేవి | రావణాసుర |
| నటరాజ్ | మీటర్ |
| లలితామహల్ | దసరా |
| విజయ్ | బలగం |

# పేదల కోసమే సంక్షేమ పథకాలు

- ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల అందజేత



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ధర్పల్లి/జక్రాన్‌పల్లి: పేదల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని తన నివాసంలో శనివారం ధర్పల్లి మండలంలోని లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడపిల్లలు ఉన్న కుటుంబాలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు ఎంతో ఆసరాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం జక్రాన్‌పల్లి మండలంలోని పలు బాధితకుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆయన అందజేశారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ పథకం పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు హనుమంత్‌రెడ్డి, రాజ్‌పాల్, నాజీర్, కిషోర్, సర్పంచ్ పుప్పాల శ్రీనివాస్, ఎంపీటీసీ గంగారెడ్డి, వార్డు సభ్యుడు పన్నాల నవీన్ పాల్గొన్నారు.

**పునరావాసం కల్పించాలి..**



ఎమ్మెల్యేకు సమస్యలను వివరిస్తున్న గోసంగి సంఘ సభ్యులు

సిరికొండ: మండల కేంద్రంలో గోసంగి సంఘం సభ్యులు గుట్టకు ఆనుకొని ఉండటంతో పునరావాసం కల్పించాలని వారు కోరారు. ఈమేరకు శనివారం జిల్లా కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌ను వారు కలిసి సమస్యను వివరించారు. సిరికొండ గుట్ట పక్కనే ఇళ్లు ఉండటంతో గుట్టపై నుంచి బండరాళ్లు జారి పడే ప్రమాదం ఉందని వారు ఎమ్మెల్యేతో తెలిపారు. తప్పనిసరిగా తగిన సహకారం అందిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లెల సాయిచరణ్ తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గంగన్న, బాలయ్య, రాఘవులు, శివ, లక్ష్మీ, నరేష్, సాయిలు, రమేష్, లింగం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మున్సిపల్ కమిషనర్ సీసీ మృతి



హైమద్ (ఫైల్)

నిజామాబాద్‌నాగారం : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సీసీగా విధులు నిర్వహిస్తున్న గూలం హఫీస్ హైమద్ గుండెపోటుతో చికిత్స పొందుతూ మృతి చెందారు. హైమద్ నగరంలోని హైమాదపూరకాలనీలో నివాసం ఉంటున్నారు. శనివారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఆరోగ్యం మరింత క్షీణించడంతో నగరంలోని మనోరమ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు శ్రమించినప్పటికీ ఆరోగ్యం సహకరించకపోవడంతో చికిత్స పొందుతూ రాత్రి 7 గంటల ప్రాంతంలో మరణించారు. మున్సిపల్‌లో విభాగంలో ఎన్ఎంఆర్(నాన్ మస్టర్ రోల్) కింద సతీష్‌పవర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఉద్యోగంలో చేరారు. అప్పటి నుంచి సుమారు 30 ఏళ్లుగా సీసీగా విధులు నిర్వహిస్తున్నారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌పై పట్టు ఉండడంతో ఫైల్స్ పెండింగ్ లేకుండా నిబద్ధతగా పనిచేశారు. అందరు కమిషనర్లచే మన్ననలు పొందారు. ఇటీవలే గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం అందుకున్నారు. పదవీ విరమణ చేసిన తర్వాత కూడా ఔట్ సోర్సింగ్ విధానంలో సీసీగా విధులు నిర్వహిస్తున్నారు. అతనికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన విషయం తెలుసుకున్న మున్సిపల్ శానిటేషన్, రెవెన్యూ, ఇంజినీరింగ్, మెప్మా తదితర సెక్షన్లకు సంబంధించి అధికారులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున ఆస్పత్రికి చేరుకున్నారు. మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ చిత్రామిశ్రా జరుగుతున్న వైద్యంపై జీజీహెచ్ సూపరింటెండెంట్ ప్రతిమారాజ్‌తో మాట్లాడారు. మెరుగైన చికిత్స అందించినప్పటికీ ఆయన ప్రాణం దక్కలేదు. మేయర్ దండునీతూ కిరణ్, కార్పొరేటర్‌లు ఇతర ప్రజాప్రతినిధులు ఆయన మృతదేహానికి నివాళులు అర్పించారు.

### ఆర్మూర్‌లో 'బలగం' ప్రదర్శన



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని రెండో వార్డులో కౌన్సిలర్ ఖాందేష్ సంగీత ఆధ్వర్యంలో శనివారం బలగం సినిమాను ప్రదర్శించారు. కుటుంబం, బంధం, బంధుత్వం వాటి గొప్పతనం గురించి చెప్పిన గొప్ప చిత్రం 'బలగం' అన్ని ఖాందేష్ సంగీత అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ఖాందేష్ సత్యం, సాయినాథ్, నరేష్, సుధాకర్, గోపి, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

బాల్కొండ: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏఎస్సై శంకర్ అన్నారు. మండలంలోని చిట్టాపూర్‌లో శనివారం సైబర్ నేరాల నివారణకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణకు ఉపయోగపడుతాయన్నారు. సర్పంచ్ వనజ గోవర్ధన్‌గౌడ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.